GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 8 | సంచిక : 05 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | ఆదివారం 20.07.2025 | పేజీలు : 3

## ప్రభుత్వానికి కులగణ

# అధ్యయన నివేదిక

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అందజేత






**టి మీడియా, జులై 19, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించింది. ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే - 2024 పూర్తి శాస్త్రీయంగా, విశ్వసనీయంగా ఉందని నిపుణుల కమిటీ తన నివేదికలో అభిప్రాయపడింది. తెలంగాణలో పూర్తి చేసిన ఈ సర్వే చారిత్రాత్మకమని, దేశానికి రోల్ మాడల్ గా నిలుస్తుందని కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీహెచ్ఆర్డీ) లో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి ఇండిపెండెంట్ ఎక్స్ పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణుల కమిటీ సభ్యులు 300 పేజీల నివేదికను సమర్పించారు.నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికలోని అంశాలు, సూచనలను మంత్రిమండలి సమావేశంలో చర్చించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్ణయించింది.రాష్ట్రంలో బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక న్యాయాన్ని అమలు చేసేందుకు ఈ నివేదిక ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య వ్యత్యాసాలు, అందుకు కారణాలపై నిపుణుల కమిటీ అధ్యయనం చేయాలని కోరారు. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటామని, ప్రజల అవసరాలను గుర్తించి సరైన సూచనలు ఇవ్వాలని కమిటీని కోరారు.ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ , ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు గారితో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.అలాగే, వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి తో పాటు, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య , సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా , ప్రొఫెసర్ హిమాన్షు , డా. సుఖదేవ్ తొరాట్ , నిఖిల్ డే , ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి , ప్రొఫెసర్ జీన్ డ్రెజ్ , ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.

### సామాజిక న్యాయం, సాధికారత లక్ష్యం...

దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, కుల సర్వేను నిర్వహించింది. మొదటి దశలో 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు రాష్ట్ర మంతటా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాకు చెందిన సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్ గా ఎంచుకుంది. ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ ను, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్ వైజర్ ను నియమించింది. 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో 96.9 శాతం కుటుంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటాను ప్రత్యేకంగా ఎంట్రీ చేయించింది. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటుంబాలు కొన్ని వేర్వేరు కారణాలతో సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడతలో వివరాల నమోదుకు అవకాశం కల్పించింది. మీ సేవా కేంద్రాలు, జీహెచ్ఎంసీ, ఎంపీడీవో ఆఫీసులు, వెబ్ సైట్ ద్వారా తమ వివరాలకు నమోదు చేసుకునే వీలు కల్పించింది.ఈ సర్వే ఫలితాల ప్రకారం రాష్ట్రంలో 1,15,71,457 గృహాలు ఉన్నాయి. 1,12,36,849 (97.10%) కుటుంబాల నుంచి 3,55,50,759 మంది ఈ సర్వేలో తమ వివరాలు నమోదు చేసుకున్నారు.

### కుల గణన సర్వే ఫలితాల ప్రకారం....

రాష్ట్రంలో ఎస్సీలు 61,91,294 మంది (17.42%), ఎస్టీలు 37,08,408 మంది (10.43%), బీసీలు 2,00,37,668 మంది (56.36%), ఇతర కులాలకు చెందిన వారు 56,13,389 మంది (15.89%) మంది ఉన్నట్టు తేలింది. ఈ సర్వే వివరాల నివేదికను ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది. సర్వే ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగా సర్వే డేటాను విశ్లేషించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి గారి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్ర్య నిపుణుల వర్కింగ్ గ్రూపును ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ నిపుణుల కమిటీకి అప్పగించింది. వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ డేటాను సేకరించిన పద్ధతి శాస్త్రీయంగా నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత, వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగుపరిచేందుకు సర్వే సహాయపడుతుందని కమిటీ సూచించింది.

# రాజకీయ ముసుగులో నేరస్థులు



- ఇంట్లో చెత్తను ఊడ్చినట్లే ఊడ్చేయాలి
- సీఎం చంద్రబాబు

**టి మీడియా, జులై 19, తిరుపతి :**

ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను శుభ్రం చేసినట్లుగానే రాష్ట్ర రాజకీయాల్లోని మలినాలను ఊడ్చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా ఈ నెలలో ప్లాస్టిక్ భూతాన్ని తరిమివేయాలని నిర్ణయించినట్లు 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' ప్రజా వేదిక కార్యక్రమంలో చంద్రబాబు తెలిపారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నిలిపేసి పర్యావరణహిత సామగ్రిని వినియోగిద్దామని ప్రజలను కోరారు.

### స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

తిరుపతి జిల్లాలో పర్యటించిన చంద్రబాబు రేణిగుంట మండలం తూకివాకంలో ఘనవ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించారు. వ్యర్థాల నిర్వహణ పనులు జరుగుతున్న తీరును అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తిరుపతి కపిలతీర్థంలో కపిలేశ్వరస్వామిని దర్శించుకున్న సీఎం తర్వాత అక్కడే స్వచ్ఛాంధ్ర ప్రతినిధులతో భేటీ అయ్యారు. అనంతరం అక్కడే పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ సహా పలు విభాగాల్లో రాష్ట్రంలోని నగరాలకు అవార్డుకు రావడం పట్ల సీఎం సంతోషం వ్యక్తం చేశారు. మానవజాతితో పాటు, పర్యావరణానికి పెనుసవాలుగా తయారైన ప్లాస్టిక్ వాడకాన్ని వీడుదామని ప్రజలకు సీఎం పిలుపునిచ్చారు.రాజకీయ ముసుగులో నేరస్థులు : పవిత్రక్షేత్రమైన తిరుపతిని దేశంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్ది సొంత ప్రాంత రుణాన్ని తీర్చుకుంటానని సీఎం ఉద్ఘాటించారు. తిరుపతిని సర్క్యులర్ ఎకానమీకి కేంద్రంగా, నాలెడ్జ్ హబ్‌గా, డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రాన్ని క్వాంటమ్ వ్యాలీగా, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా అభివృద్ధి చేసి ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో రాజకీయ ముసుగులో ఉన్న నేరచరితుల్ని ఏరిపారేసే బాధ్యత ప్రజలు తీసుకోవాలని కోరారు. పీ-4లో భాగంగా గుర్తించిన రెండు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకోగా వారిని సీఎం అభినందించారు. మరింత మంది మార్గదర్శులు ముందుకొచ్చి అట్టడుగున ఉన్న కుటుంబాలను ఆదరించాలని కోరారు.రాష్ట్రాభివృద్ధికి ఒక్కో నెల ఒక్కో కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం బాగుండాలంటే అందరూ స్వచ్ఛత పాటించాలని సీఎం పిలుపునిచ్చారు. ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మార్చాలని అన్నారు. తాను తిరుపతిలో చదువుకుంటూనే ఎమ్మెల్యేగా ఎదిగానని, అంచెలంచెలుగా ఎదిగి నాలుగోసారి సీఎం అయ్యానని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

### నేరస్థుల గుండెల్లో నిద్ర పోతాం

నేర చరిత్ర కలిగిన నేతలు రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలన్నారు. గత పాలకులు ప్రజల ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయలేదని విమర్శించారు. అంతేగాక ప్రజల భూములను లాక్కునేందుకు యత్నించారన్నారు. మేం వచ్చాక ఫ్యాక్షనిజం, ముఠా కలహాలు, మతకలహాలు నివారించామని వెల్లడించారు. నేరస్థుల గుండెల్లో నిద్ర పోతాం, వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజే నాపై అసత్య ప్రచారం చేశారని మండిపడ్డారు. వైఎస్సార్సీపీ పాలనలో ఎవరికైనా స్వేచ్ఛ ఉండేనా? అని ఈ సందర్భంగా చంద్రబాబు ప్రశ్నించారు.

### లిక్కర్ స్కామ్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్

టి మీడియా, జులై 19,%-%విజయవాడ:ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ4గా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని సిట్ అరెస్ట్ చేసింది. సిట్ విచారణకు మిథున్ రెడ్డి హాజరయ్యారు. 6 గంటలకు పైగా అధికారులు ఆయన్ని విచారించారు. ఈ విచారణ తర్వాత సిట్ ఎంపీని అరెస్ట్ చేసింది. ఆయన్ని కోర్టులో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసినట్లు కుటుంబసభ్యులకు సిట్ సమాచారం ఇచ్చింది. మిథున్ రెడ్డికి చెందిన సంస్థలకు లిక్కర్ ముడుపులు వెళ్లినట్లు సిట్ గుర్తించింది. ఆ వివరాలను ఇవాళ్టి విచారణలో ఆయన ముందు పెట్టి ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్లను హైకోర్టు, సుప్రీం కోర్టు కొట్టేశాయి. ఈ కేసులో ఇప్పటివరకు 12మంది అరెస్ట్ అయ్యారు.మరోవైపు ఈ కేసులో ఇవాళ తొలి ఛార్జ్‌షీట్‌ను సిట్ కోర్టులో దాఖలు చేసింది. ఈ ఛార్జ్‌షీట్‌లో కీలక విషయాలను బయటపెట్టింది. అయితే మిథున్ రెడ్డి పేరును మాత్రం సిట్ ప్రస్తావించలేదు. ఏసీబీ న్యాయాధికారికి 300 పేజీల ఛార్జ్ షీట్‌ను సిట్ సమర్పించింది. 100కు పైగా ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలు దానికి జత చేసింది. మొత్తం రూ. 62 కోట్లు ఫ్రీజ్ చేసినట్లు తెలిపింది. ఈ కేసులో 268మంది సాక్ష్యులను విచారించినట్లు సిట్ వివరించింది. 11 మంది నిందితుల స్టేట్‌మెంట్ల నివేదికలను ఛార్జ్‌షీట్‌లో మెన్షన్ చేసింది. బంగారం షాపులు, రియల్ ఎస్టేట్ సంస్థల్లో పెట్టుబడులు పెట్టినట్లు తెలిపింది. ష ల కంపెనీల ద్వారా మద్యం ముడుపులు, బ్లాక్ మనీని వైట్‌గా మార్చడం వంటి అంశాలను ఛార్జ్‌షిట్‌లో సిట్ వివరించింది. రియల్ ఎస్టేట్ సంస్థలు, కంపెనీలు, బంగారం షాపుల్లో పెట్టుబడులకు సంబంధించిన స్టేట్‌మెంట్ల రికార్డులను ఛార్జ్‌షీట్‌లో సిట్ పేర్కొంది.

# నేను ఎవరికీ భయపడేది లేదు

## బండి సంజయ్‌కి స్ట్రాంగ్ కౌంటర్

**టి మీడియా, జులై 19, హైదరాబాద్ బ్యూరో:** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.హుజురాబాద్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శామీర్‌పేట్‌లోని ఈటల రాజేందర్ ఇంటికి ఇవాళ(శనివారం) కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి ఈటల రాజేందర్ మాట్లాడారు. హుజురాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని ఉద్ఘాటించారు. ఇక నుంచి అక్కడ స్టేట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. అప్పుడు కేసీఆర్ తన విషయంలో చేసింది అదేనని గుర్తుచేశారు. అయినా హుజురాబాద్ బిడ్డలు తనను కాపాడుకున్నారని ఉద్ఘాటించారు. తాను అలాగే వారిని కాపాడుకుంటానని మాటిచ్చారు. దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారని గుర్తుచేశారు ఎంపీ ఈటల రాజేందర్శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయలేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని.. తనకు తెలియని వారు లేరని... బీసీ బిడ్డగా తాను మంత్రి పదవులు పొందానని గుర్తుచేశారు. దేశ ప్రధాని మోదీ వ్యక్తుల కోసం కాకుండా.. వ్యవస్థ నిర్మాణం కోసం పని చేస్తున్నారని నొక్కిచెప్పారు. మనమంతా దేశ ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. వారు ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని అని విమర్శించారు ఎంపీ ఈటల రాజేందర్.కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెళ్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యాలయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుపాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటుందని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళ్లు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.



### ఉపరితల గనుల్లో ...

# రేర్ ఎర్త్ ఎలిమెంట్స్

- టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్‌తో సింగరేణి ఒప్పందం
- అరుదైన భూలోహకాలను వెలికితీసేందుకు నిర్ణయం

**టి మీడియా, జులై 19, హైదరాబాద్ బ్యూరో :**



అరుదైన లోహకాల అన్వేషణ దిశగా సింగరేణి యాజమాన్యం ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. సింగరేణి పరిధిలో అరుదైన భూలోహకాలు (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్) ఉన్నట్లు గుర్తించిన నేపథ్యంలో వాటిని వెలికితీసేందుకు కార్యాచరణ రూపొందిస్తోంది.

### రెండు సంస్థలతో ఒప్పందాలు

కీలక ఖనిజాల అన్వేషణ, పరిశోధన, మోడ్రన్ టెక్నాలజీ వాడకం, ఉత్పత్తితో పాటు పర్యావరణహిత పద్ధతుల వినియోగంలో పరస్పర లాభదాయక ఒప్పంద పత్రాలపై ఇనిస్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటీ), సింగరేణి సంస్థ అధికారులు గత నెల జూన్ రెండో వారంలో సంతకాలు చేసుకున్న విషయం తెలిసిందే. కీలక ఖనిజాలు, అరుదైన భూలోహకాలపై రిసెర్చ్, ఉత్పత్తి నిమిత్తం కేంద్ర బొగ్గు గనుల శాఖకు చెందిన నాన్ ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్‌తో సింగరేణి కాలరీస్? కంపెనీ లిమిటెడ్ సంస్థ తాజాగా ఈనెల 4న ఒప్పందం కుదుర్చుకుంది.

### ఉభయ జిల్లాల్లోని కొన్ని గుట్టల్లోనూ

అరుదుగా లభించే పదార్థాలు (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్) సింగరేణిలోని కొన్ని ఉపరితల గను(ఓపెన్ కాస్ట్)ల్లో ఉన్నట్లు సింగరేణి సంస్థ ప్రాథమికంగా నిర్ధారించుకుంది. విద్యుదుత్పత్తి సందర్భంగా విడుదలయ్యే బూడిదలోనూ అరుదైన, విలువైన భూ లోహకాలు ఉన్నాయని కనుగొంది. మణుగూరుకు సమీపంలోని దుర్గంగుట్ట బ్లాకులో సగటున 266.21పీపీఎం స్థాయిలో రేర్? ఎర్త్? ఎలిమెంట్స్ లభ్యమైనట్లు చెబుతోంది. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లోని కొన్ని గుట్టల్లోనూ ఈ భూలోహకాలు? ఉన్నట్లు తేలిందని పేర్కొంటోంది.

### మార్కెట్‌లో అధిక ధరలు

లాంథనం, సీరియం, ప్రసియోడీమియం వంటి ఆరు రకాల తేలికైన లోహకాలు, స్కాండియం, డిస్ప్రోజియం, ఇట్రియం వంటి ఎనిమిది రకాల భార లోహకాలు సింగరేణి ప్రాంతంలో ఉన్నట్లు కనుగొంది. ఎంతో విలువైన భూ లోహకాలను ప్రొడక్షన్ చేసేందుకు అయ్యే ఖర్చు, వాటిని విక్రయిస్తే వచ్చే లాభం మొదలైన అంశాలను బేరీజు వేసుకుని విశ్లేషించాల్సి ఉంది. అరుదైన లోహాల ధరలు మార్కెట్?లో అధికంగా ఉంటున్నందున ఉత్పత్తి ఖర్చు కన్నా విక్రయించగా వచ్చే ఆదాయం అధికంగా ఉంటుందని సింగరేణి సంస్థ యాజమాన్యం భావిస్తోంది.అరుదైన భూ లోహకాలను వెలికితీయటం సింగరేణికి శుభపరిణామ అంశం. అందుకే ఆ రంగంలో చాలా అనుభవం కలిగిన కంపెనీలతో ఒప్పందాలను కుదుర్చుకుంటున్నాం. దేశీయంగా కీలక ఖనిజాల ఉత్పత్తికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యమిస్తుండటంతో సింగరేణి ఈ రంగం వైపు ఎక్కువగా దృష్టి సారించింది" -ఎన్.బలరాం, సింగరేణి సీఎండీ

### ప్రత్యామ్నాయ మార్గాలపై సింగరేణి

భవిష్యత్తులో సింగరేణి గనులలో చాలా వరకు మూతపడే అవకాశముంది. ఈ నేపథ్యంలో సంస్థ మనుగడను కొనసాగించాలంటే ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెడితేనే బాగుంటుందని సీఎండీ చాలా వేదికల మీద చెప్పిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఉపరితల గనులలో రేర్ ఎర్త్? ఎలిమెంట్స్? కోసం అన్వేషించి వాటిని గుర్తించింది. వీటి వల్ల సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు కొంత ఉపశమనం లభించినట్లేనని నిపుణులు చెబుతున్నారు. మన దేశంలో విద్యుత్తు ఉత్పత్తి చేయాలంటే ఎక్కువగా బొగ్గుపైనే ఆధారపడాల్సి వస్తోంది. రానున్న కాలంలో బొగ్గు గనులు తరిగిపోయి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉంది.

# గ్రామాల సమస్యకు పరిష్కారం

- తీరం వెంబడి రూ.323 కోట్లతో రక్షణ గోడ



**టి మీడియా, జులై 19, కాకినాడ :**
రాష్ట్రంలోని సాగర తీరంలో కెరటాల ధాటికి కోతకు గురవుతున్న గ్రామాల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో వందల సంఖ్యలో ఇళ్లు, ఆలయాలు, ఆస్తులు కడలిలో కలిసిపోయాయి. దేశవ్యాప్తంగా తీర ప్రాంతాల్లో కోత నివారణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి వివిధ రాష్ట్రాల నుంచి ప్రతిపాదనలు వెళ్లాయి. అందులో ముఖ్యంగా కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంతం ఎక్కువ కోతకు గురవడం, ఇళ్లు నేలమట్టమవ్వడంతో జిల్లా అధికారులు ప్రతిపాదించిన డీపీఆర్ ఆమోదానికి ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

**రూ.323 కోట్ల వ్యయంతో రక్షణగోడ**

త్వరలో కాకినాడ జిల్లాలోని ఉప్పాడ తీరం కోత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఇప్పటికే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఈ తీర రక్షణపై చేస్తున్న ప్రకటనలు స్థానికుల్లో ఆశలు రేకెత్తిస్తున్నాయి. ఇటీవలే రూ. 323 కోట్ల వ్యయంతో రక్షణగోడ నిర్మాణానికి కేంద్రం సానుకూలంగా ఉందని ఎంపీ తెలిపారు. ఈనెల 30న దిల్లీలో కేంద్ర హోంశాఖ కార్యదర్శితో జరిగే సమావేశంలో కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్, ఇతర ఉన్నతాధికారులతో కూడిన సబ్ కమిటీ పాల్గొననుంది. అనంతరం దీనిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

**కడలిలో కలిసిపోయిన ఆస్తులు**

కాకినాడ సాగర తీరంలో కెరటాల ధాటికి సుబ్బంపేట నుంచి ఉప్పాడ మీదుగా కోనపాపపేట వరకు మత్స్యకార గ్రామాలు రోజురోజుకు మాయమవుతున్నాయి. ఇప్పటికే వందల సంఖ్యలో ఇళ్లు, ఆలయాలు, ఆస్తులు కడలిలో కలిసిపోయాయి. ఉప్పాడ కొత్తపల్లి రోడ్డు సైతం కోతకు గురవుతోంది. వీటి రక్షణ కోసం గతంలో నిర్మించిన జియోట్యూబ్ చెల్లాచెదురైపోయింది. అయితే కొన్నేళ్లుగా సమస్య మరింత తీవ్రం కావడంతో స్థానికులంతా నేతలకు విన్నవిస్తూ వస్తున్నారు.

**పట్టాలెక్కించేందుకు కృషి**

వైఎస్సార్సీపీ హయాంలో కేంద్ర బృందం వచ్చి పరిశీలించినా పరిష్కారానికి అప్పటి నేతలు చొరవ చూపలేకపోయారు. పిఠాపురం నుంచి ఎన్నికైన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉప్పాడ తీర రక్షణపై ప్రత్యేక దృష్టి సారించారు. శాశ్వత పరిష్కారం కోసం నిపుణులతో మాట్లాడి రక్షణ గోడ నిర్మాణానికి రూ. 323 కోట్లతో ప్రతిపాదనలు పంపించారు. కేంద్రం దృష్టికి ఎప్పటికప్పుడు సమస్యను తీసుకువెళ్తూ ఈ భారీ ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు కృషి చేస్తున్నారు. 15 కి.మీ మేర రక్షణ గోడ : ఇటీవల కేంద్ర ప్రభుత్వానికి వివిధ రాష్ట్రాల నుంచి వెళ్లిన ప్రతిపాదనలను పరిశీలించిన కేంద్రం విశాఖపట్నం, కాకినాడ జిల్లాల డీపీఆర్‌లను తుది దశ సమీక్షకు తీసుకున్నట్లు సమాచారం. అలాగే ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన మాధవ్ సైతం ఈ ప్రాజెక్టుకు కేంద్రం నిధులివ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. సుబ్బంపేట నుంచి కోనపాపపేట వరకు సుమారు 15 కి.మీ మేర రక్షణ గోడ నిర్మించి మత్స్యకార గ్రామాలకు ముంపు ముప్పు నుంచి పరిష్కారం చూపనున్నారు.

# కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**టీ మీడియా, జులై 19,ఎండపల్లి:**
మహిళలను అన్ని రంగాలలో బలోపేతం చేయడమే కాకుండా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తో కలిసి ఎండపెల్లి మండలం రాజారాం పల్లె గ్రామంలోనీ స్థానిక ఎస్సార్ గార్డెన్లో శనివారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలల్లో పాల్గొన్నారు. కార్యక్రమలో భాగంగా వడ్డీ రాయితీ కింద 4 వేల 683 స్వశక్తి సంఘాలకు 5 కోట్ల 70 లక్షల రూపాయల చెక్కులను,స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 40 పట్టణ మహిళా పొదుపు సంఘాలకు 32 లక్షల రూపాయల చెక్కులను,అదే విధంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో భాగంగా 10 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేసి,నూతనంగా మంజూరు అయిన 5ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు సాధికారత కల్పించడానికి,అన్నీ జీవనోపాధి అంశాలలో మహిళలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని,అన్నారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులుప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలఅందిస్తున్నామని,మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని,అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా ధర్మపురి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌళిక వసతుల ఏర్పాటులో మహిళలను భాగస్వామ్యం చేస్తూ వారికి పనులను కేటాయించడం జరిగిందన్నారు. 127 ప్రభుత్వ స్కూళ్ళలో మరమ్మతులు చేయించడం జరిగిందని,ధర్మపురి నియోజకవర్గంలోని ఐదు మండలాలు ధర్మపురి,బుగ్గారం, గొల్లపల్లి,వెల్గటూర్, ధర్మారం కు కొత్త బస్సులు మంజూరు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శైలెందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి గోపిక,గాజుల విజయ్,గాజుల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు రమేష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు వడకపురం రవి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్,నేతరి రమేష్,అధికారులు ఎండపల్లి తహసిల్దార్ అనిల్ కుమార్,ఎంపీడీఓ నరేష్,ఆర్ఐ అన్వేష్,డి ఆర్ డి ఓ రఘువరణ్,అడిషనల్ డి ఆర్ డిఓ సునీత,డీపీఎంస్ నారాయణ, రమేష్, నాగేష్, ఎపిఓ చంద్రకళ,సిఎ లు మహిళలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మాదాస్ అఖిల్

**టి మీడియా, జులై 19,పినపాక ప్రతినిధి:**
రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి జులై 23 న జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మదాసు అఖిల్ కోరారు. శనివారం పినపాక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని అయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి సుమారు 20 నెలలు కావస్తున్న ఇంతవరకు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్,ఫీజు రీయింబర్స్మెంట్,బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను ఇప్పటికి విడుదల చేయలేని కారణంగా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని,గురుకుల పాఠశాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో నడిపించడం వలన విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని,చదువుకునే విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా చర్ప ఓంకార్,బానోత్ లతశ్రీ,నూనె శ్రీనికితన్,సంతుకూరీ హర్షిత లను కమిటీ సభ్యులు గా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రేగుళ్ళ హరీష్,బోడ అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహాలకు భయపడుతున్న బిజేపి

- హామీలు నెలవేర్చకుంటే పోరుబాట
- సిపిఐ జిల్లా మహాసభల్లో కూనంనేని




**టి మీడియా, జులై 19, మధిర :**
విప్లవకారుల మృతదేహాలకు బిజేపి నేతలు భయపడుతున్నారని, హతమార్చిన తర్వాత మృతదేహాలను కుటుంబీకులకు ఇచ్చేందుకు జంకుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు -తెలిపారు. మరణించిన తర్వాత కూడా విప్లకారులు ప్రజలను చైతన్యవంతులను చేస్తారనే భయంతో బిజేపినేతలు జంకుతున్నారని, విప్లకారులను లేకుండా చేయడం ఎవరితరం కాదన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా 23వ -మహాసభలు శనివారం మధిర నియోజకవర్గ కేంద్రంలోని పోటు ప్రసాద్ నగర్ (రెడ్డి గార్డెన్స్) లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ బిజేపి నేతలు మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రశ్నించే వారిని లేకుండా చేయాలని చూస్తున్నారని, ఈ క్రమంలోనే మావోయిస్టులను తుదముట్టిస్తామని అమితా లాంటివారు ప్రగల్బాలు పలుకుతున్నారన్నారు. ప్రజలపక్షాన పనిచేసే కమ్యూనిస్టులను లేకుండా చేయడం ఎవరి తరం కాదని, కమ్యూనిస్టు సిద్ధాంతం - విశ్వవ్యాపితమైన సిద్దాంతాన్ని ప్రతిపాదించిన కారల్ మార్క్స్ ఆయనకు సహకరించిన ఎంగిల్స్ అమలు చేసిన లెనిన్ ప్రపంచ -మానవాళికి కొత్త వెలుగులునిచ్చారన్నారు. సమాజహితం కోరే కమ్యునిస్టుల అవసరం పెరుగుతోందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు చేసేందుకు జాప్యం చేస్తే సిపిఐ పోరుబాట పట్టక "తప్పదని ఆయన హెచ్చరించారు. మాజీ భారతప్రధాని మన్మోహన్ సింగ్ మాదిరి అప్పుల నుంచి బయటబడే మార్గాలను -అన్వేషించాని, సంక్షేమం, అభివృద్ధి విషయంలో నానిచివేత దోరణి మానుకోవాలన్నారు. స్థానిక ఎన్నికల్లో తమ బలానికి అనుగుణంగా పొత్తులు కుదిరితే కలిసిపోటీ చేస్తామని, లేదంటే ఒటరిపోరుతో తమ సత్తా చాటుతామన్నారు.

**చారిత్రిక పోరాటాలు సిపిఐ సొంతం**

స్వాతంత్ర్యానంతరం అనేక చారిత్రక పోరాటాలకు కమ్యూనిస్టుపార్టీ నేతృత్వంవహించిందని ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా ఉధ్యమ కేంద్రంగా భాసిల్లిందని సిపిఐ రాష్ట్ర నాయకులు, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం తెలిపారు. సిపిఐ మహాసభల్లో ఆయన మాట్లాడుతూ నాడు సంపూర్ణ స్వాంత్ర్యానికి కమ్యూనిస్టులే పిలుపునిచ్చారని, ఆ నాటి నుండి ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతునిచ్చిన జాతీయ పార్టీగా సిపిఐ ఖ్యాతి గడించిందన్నారు. మతోన్మాదం, కార్పోరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని నెల్లికంటి పిలుపునిచ్చారు. కమ్యూనిస్టుల పోరాటాలు మాత్రమే ప్రజలకు హక్కులు సాధించి పెడతాయని ఆయన స్పష్టం చేశారు. జమ్ముల జితేందర్ రెడ్డి, మందడపు రాణి, అజ్మీరా రామ్మూర్తి, దొండపాటి రమేష్, మేకల శ్రీనివాసరావు, ఎంగల ఆనందరావు అధ్యక్ష వర్గంగావ్యవహరించిన ఈ మహాసభలో సిపేట జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, షాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రా బాబు, ఎస్ కే జానిమియా ఏపూరి లతాదేవి కొండపర్తి గోవిందరావు సిద్దినేని కర్ణకుమార్ ఆహ్వానసంఘం బాద్యులు కర్నాటి రాంమోహన్ రావు బెజవాడ రవిబాబు యం ఎ రహీమ్ పూట్ల కొండలరావు తదితరులు పాల్గొన్నా రు





# నిరుద్యోగ యువతీ, యువకులకు శిక్షణ

- ఆర్జి-1 జిఎం డి.లలిత్ కుమార్...

**టీ మీడియా,జూలై 19, గోదావరిఖని:**
సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ,యువకులకు ఉపాది కల్పనలో భాగంగా,శనివారం స్థానిక ఆర్జీ.1 ఏరియా జివిటిసి నందు జియంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, హైదరాబాద్ ద్వారా "ఎలక్ట్రానిక్ హౌస్ వైరింగ్" (బాలురకు), మ "హెూం హెల్త్ ఎయిడ్" (మహిళలకు) రెండు నెలల ఉచిత శిక్షణ-స్వయం ఉపాధి కొరకు రిజిస్ట్రేషన్ చేసుకుని ఎంపికయిన 30 మందిని,గోదావరిఖని పరిసర,ఇతర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులను శిక్షణ కొరకు సిరిసిల్ల పంపించడానికి కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమము ఆర్జీ.1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ పచ్చ జెండా ఊపి బస్సును సిరిసిల్ల కు పంపించడము జరిగినది. ఈ సందర్భంగా ఆర్జీ.1ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ మాట్లాడుతూ...సింగరేణి సంస్థ ఆధ్యర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాది కల్పనలో భాగంగా గోదావరిఖని,పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ,యువకులు చదువుకొని సరియైన ఉపాధి లేక ఎక్కువ శాతం నిరుద్యోగులుగా మిగిలిపోతున్నరని,వీరికి సింగరేణి సంస్థ ఆర్జీ.1 ఆద్వర్యంలో జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ద్వారా సిరిసిల్ల నందు "ఎలక్ట్రానిక్ హౌస్ వైరింగ్" (బాలురకు), "హెూం హెల్త్ ఎయిడ్" (మహిళలకు) లలో ఉచిత శిక్షణ,ఉపాధి అవకాశములు కల్పించుటకు పంపటం జరిగింది. వీరికి శిక్షణతో పాటు బోజనము,హాస్టల్ సదుపాయం కల్పించడం గొప్ప కార్యక్రమం అని అభ్యర్థులు ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వీరికి భవిష్యత్తులో ఎక్కడైనను స్వయం ఉపాధి పొందుటకు అవకాశం కలదని తెలిపారు. ఈ శిక్షణ వారి కుటుంబములో గొప్ప మార్పు తీసుకువస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్జీ.1 యస్.ఓ.టు జియం ఆంజనేయ ప్రసాద్, జివీటిసి మేనేజర్ డినేల్ కుమార్,అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ మాధవ రెడ్డి, వేణుగోపాల్,బి.కృష్ణ మురళి,స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎండి రహమతుల్లా


**టీ మీడియా ,జులై 19 ,ఆత్మకూరు:**



ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఆత్మకూరు పట్టణానికి చెందిన ఎండి రహమతుల్లా నియమంతులయ్యారు. ఈ మేరకు శనివారం తెలంగాణ ప్రభుత్వ ఏపీసి మరియు ఎఫ్ ఎ సి కార్యదర్శి కె సురేంద్రమోహన్ ఉత్తర్వులను వెలువరించారు. మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కి ఎప్పటికీ రుణపడి ఉంటానని నూతన చైర్మన్గా ఎన్నికైన రహమతుల్లా పేర్కొన్నారు. ఆత్మకూర్ మార్కెట్ కమిటీ అభివృద్ధి ధ్యేయంగా రైతుల శ్రేయస్ఏ లక్ష్యంగా ముందుకు వెళతానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్న వారికి ఎప్పటికైనా న్యాయం జరుగుతుందని, తనకు ఈ పదవిని కల్పించిన మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి రహమతుల్లా గారికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రహమతుల్లాను తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధికార ప్రతినిధి, రాష్ట్ర గీతా పారిశ్రామిక డిపార్ట్మెంట్ చైర్మన్ నాగరాజు గౌడ్, నల్లగొండ శీను, తులసి రాజు తో పాటు పలువురు అభినందించారు.

# క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

- సులువుగా కరెంట్ బిల్లు చెల్లించండి




**టి మీడియా, జులై 19,అమరావతి బ్యూరో:**
ఒకప్పుడు కరెంట్ బిల్లు కట్టాలంటే విద్యుత్ కార్యాలయాలకు వెళ్లాల్సిందే. అక్కడ గంటల తరబడి క్యూలో నిలబడి బిల్లు కట్టాల్సి వచ్చేది. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త పద్ధతులు వచ్చాయి. తొలుత ఆన్?లైన్, అనంతరం డిజిటల్ పేమెంట్స్ వచ్చాయి. ఇక ఇప్పటివరకు గూగుల్ పే వంటి యూపీఐ యాప్స్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లింపులు చేస్తున్నారు. వినియోగదారులు బిల్లులు కట్టేందుకు మరింత సులువైన పద్ధతి తీసుకొచ్చారు. అదే క్యూఆర్ కోడ్ పద్ధతి. మరి క్యూఆర్ కోడ్?తో కరెంట్ బిల్లు ఎలా కట్టాలంటే తెలుసుకుందాం. విద్యుత్తు బిల్లు కట్టాలంటే ఏపీఈపీడీసీఎల్ యాప్, వెబ్‌సైట్‌లోకి వెళ్లి అందులో మన మీటర్ సర్వీస్ అంకెలు నమోదు చేసి చెల్లిస్తుంటాం. పొరపాటున సర్వీస్ నెంబర్ అంకెలు తప్పుగా నమోదు చేస్తే వేరొకరి బిల్లు చెల్లింపు జరిగిపోతుంది. ఇక డిజిటల్ చెల్లింపుపై అవగాహన లేని వారంతా విద్యుత్తు కార్యాలయాలకు వెళ్తుంటారు. ఒక్కోసారి అక్కడ సర్వర్ పని చేయక గంటలకొద్దీ నిరీక్షించాల్సి ఉంటుంది. ఈ బాధలు పడకుండా సులువుగా కూర్చున్న చోట నుంచే ఫోన్‌లో బిల్లు చెల్లించే విధానాన్ని ఏపీఈపీడీసీఎల్ ప్రవేశపెట్టింది. వినియోగదారునికి ఇచ్చే విద్యుత్తు బిల్లు కింద క్యూఆర్ కోడ్ ఉంటుంది. దాన్ని ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం ద్వారా స్కాన్ చేసి వెంటనే బిల్లు చెల్లించే అవకాశం కల్పించారు. ఎప్పటి నుంచో అదే పద్ధతి: గత సంవత్సరమే పక్క రాష్ట్రం తెలంగాణ థర్డ్? పార్టీ పేమెంట్? యాప్స్? నుంచి బిల్లులను చెల్లించడం నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు విద్యుత్? బిల్లులను చెల్లించే వినియోగదారులకు (ఉత్తర తెలంగాణ) విద్యుత్? పంపిణీ సంస్థ గుడ్? న్యూస్? చెప్పింది. పేమెంట్? యాప్స్? స్థానంలో కొత్తగా ఇంటి వద్ద నుంచే బిల్లులు చెల్లించే వెసులుబాటును కల్పించారు. అదే క్యూఆర్? కోడ్? విధానం. ఇంటి వద్ద మీటర్? రీడింగ్? తీసినప్పుడు బిల్లు కింద ఈ క్యూఆర్? కోడ్?ను ఇస్తారు. దాని ద్వారా వినియోగదారులకు నచ్చిన పేమెంట్? యాప్? ద్వారా విద్యుత్? బిల్లును చెల్లించే వెసులుబాటును విద్యుత్? పంపిణీ సంస్థ తీసుకువచ్చింది. ముందుగా ఇళ్లలో మీటర్ల నుంచి రీడింగ్? తీశాక వచ్చే బిల్లు కిందే క్యూఆర్? కోడ్? ముద్రించి ఉంటుంది. వినియోగదారులు తమ మొబైల్స్? ద్వారా క్యూఆర్? కోడ్?ను స్కాన్? చేసి డెబిట్, క్రెడిట్? కార్డులు, యూపీఐ, నెట్? బ్యాంకింగ్? తదితర విధానాల్లో బిల్లులను చెల్లించే వెసులుబాటును ఎన్పీడీసీఎల్? తీసుకువచ్చింది. ఇలా ఈజీగా బిల్లులను చెల్లించేలా ఏర్పాట్లు చేసింది. మరోవైపు గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఐదేళ్లూ విద్యుత్ బిల్లులు పెంచడంలో పోటీ పడింది. కూటమి అధికారంలోకి వచ్చాక విద్యుత్ ఛార్జీల తగ్గింపులో తొలి అడుగు వేసింది. ఇన్నాళ్లూ 'ట్రూఅప్ ఛార్జీలు' అనే పదాన్నే విన్న వినియోగదారులకు ఐదేళ్ల తర్వాత తొలిసారి 'ట్రూడౌన్' పదం పరిచయం కాబోతోందని అధికారులు తెలుపుతున్నారు. మొదటిసారి డిస్కంలు రూ. 449.60 కోట్లు వినియోగదారులకు 'తిరిగి చెల్లించబోతున్నాయి'.

# లిక్కర్ స్కామ్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్



**టి మీడియా, జులై 19,%-%విజయవాడ:**ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ4గా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని సిట్ అరెస్ట్ చేసింది. సిట్ విచారణకు మిథున్ రెడ్డి హాజరయ్యారు. 6 గంటలకు పైగా అధికారులు ఆయన్ని విచారించారు. ఈ విచారణ తర్వాత సిట్ ఎంపీని అరెస్ట్ చేసింది. ఆయన్ని కోర్టులో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసినట్లు కుటుంబసభ్యులకు సిట్ సమాచారం ఇచ్చింది. మిథున్ రెడ్డికి చెందిన సంస్థలకు లిక్కర్ ముడుపులు వెళ్లినట్లు సిట్ గుర్తించింది. ఆ వివరాలను ఇవాళ్టి విచారణలో ఆయన ముందు పెట్టి ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్లను హైకోర్టు, సుప్రీం కోర్టు కొట్టేశాయి. ఈ కేసులో ఇప్పటివరకు 12మంది అరెస్ట్ అయ్యారు. మరోవైపు ఈ కేసులో ఇవాళ తొలి ఛార్జ్‌షీట్‌ను సిట్ కోర్టులో దాఖలు చేసింది. ఈ ఛార్జ్‌షీట్‌లో కీలక విషయాలను బయటపెట్టింది. అయితే మిథున్ రెడ్డి పేరును మాత్రం సిట్ ప్రస్తావించలేదు. ఏసీబీ న్యాయాధికారికి 300 పేజీల ఛార్జ్ షీట్‌ను సిట్ సమర్పించింది. 100కు పైగా ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలు దానికి జత చేసింది. మొత్తం రూ. 62 కోట్లు ఫ్రీజ్ చేసినట్లు తెలిపింది. ఈ కేసులో 268మంది సాక్ష్యులను విచారించినట్లు సిట్ వివరించింది. 11 మంది నిందితుల స్టేట్‌మెంట్ల నివేదికలను ఛార్జ్‌షీట్‌లో మెన్షన్ చేసింది. బంగారం షాపులు, రియల్ ఎస్టేట్ సంస్థల్లో పెట్టుబడులు పెట్టినట్లు తెలిపింది. షెల్ కంపెనీల ద్వారా మద్యం ముడుపులు, బ్లాక్ మనీని వైట్‌గా మార్చడం వంటి అంశాలను ఛార్జ్‌షిట్‌లో సిట్ వివరించింది. రియల్ ఎస్టేట్ సంస్థలు, కంపెనీలు, బంగారం షాపుల్లో పెట్టుబడులకు సంబంధించిన స్టేట్‌మెంట్ల రికార్డులను ఛార్జ్‌షీట్‌లో సిట్ పేర్కొంది.

# మీ బ్యాంక్ అకౌంట్ పని చేస్తుందా..?

- కేవైసీ అప్‌డేట్ చేయించండిలా



**టి మీడియా, జులై 19, హైదరాబాద్ బ్యూరో :**
కామారెడ్డి జిల్లాలో 11,599 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు. ప్రభుత్వం ఇచ్చే బిల్లులు లబ్ధిదారులకు జమ చేయడానికి అధికారులు బ్యాంకు అకౌంట్? నంబర్లు సేకరించాలి. ఈ ఖాతాలకు ముందుగా ఒక్కో రూపాయి చొప్పున ప్రభుత్వం బదిలీచేసింది. 2009 లో సేకరించిన ఆ ఖాతాల బ్యాంకు ఖాతాలలో డబ్బు జమ కాలేదు. ఆ అకౌంట్స్ అన్ని ఇన్?ఆపరేటివ్?(పనిచేయని) స్థితిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దానిలో 1635 ఖాతాలను సరి చేయించారు. 2016-17లో ఆసరా పింఛన్లు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారంటే ఉమ్మడి నిజామాబాద్? జిల్లాలో సమారు 3.75 లక్షల మంది లబ్ధిదారులు బ్యాంకు ఖాతాలను తెరిపించారు. అధికారులకు లక్ష్యాలను నిర్దేశించగా 95 శాతం మంది లబ్ధిదారులు బ్యాంకు ఖాతాలను తెరిచారు. కానీ ఆ తర్వాత బ్యాంకు ఖాతాల్లో పింఛన్లు జమ చేయలేదు. దీంతో సుమారు లక్ష వరకు ఖాతాలు ఇన్?ఆపరేటివ్?లో ఉండిపోయాయి.

**ఇలా చేయడం వల్ల వృథా**

ప్రభుత్వ పథకల ప్రయోజనాలను పొందడానికి చాలా మంది బ్యాంకుల్లో ఖాతాలు తెరుస్తున్నారు. కానీ ఆ తర్వాత ఖాతా నిర్వహణను మరిచిపోతున్నారు. తీరా ఏదైనా ప్రభుత్వ పథకం లబ్ధి పొందడానికి బ్యాంకు ఖాతా నంబరు ఇచ్చిన తర్వాత అది ఇన్?ఆపరేటివ్? ఖాతా అని తెలుస్తుంది. ఈ కారణంగా ఖాతాదారులు అప్పుడు లబోదిబోమంటూ బ్యాంకులకు పరుగులు దీస్తున్నారు. ఇలా ఇన్?ఆపరేటివ్? ఖాతాలు ఇవ్వడం వల్ల అధికారులకు కూడా సమయం వృథా అవుతుంది. ఇలా చేయడం వల్ల ఆ పనిని రెండోసారి చేయాల్సి వస్తుంది. దానికితోడు లబ్ధిదారుడికి నగదు అందడానికి ఎక్కువ సమయం పడుతోంది. ఈ-కేవైసీ చేయించుకోండి : సాధారణంగా ఆరు నెలల పాటు బ్యాంకు ఖాతాలో ఎటువంటి లావాదేవీలు నిర్వహించకపోతే అది ఇన్?ఆపరేటివ్? స్థితికి చేరుకుంటుంది. కొన్ని రోజుల పాటు ఖాతాదారులకు సంక్షిప్త సమాచారం వస్తుంది. ఆ తర్వాత అది కూడా నిలిచిపోతుంది. ఇలానే ఆరునెలల పాటు లావాదేవీలు లేక ఖాతా పనిచేయకుంటే వెంటనే సంబంధిత బ్యాంకును సంప్రదించాలి. ఆధార్?కార్డు, పాన్?కార్డు తీసుకుంటే కేవైసీ చేయించుకోవాలి. బ్యాంకులో కేవైసీ ఫారం ఇస్తారు. దానిని పూరించి బ్యాంకు అధికారులకు ఇచ్చిన వెంటనే మీ ఖాతా పునఃప్రారంభమవుతుంది. మీకు ఈ ఫారం పూరించడం రాకుంటే బ్యాంకుల్లో ఉండే బ్యాంకు మిత్రాలను కలిస్తే వారే పూరించి ఇస్తారు.

**లావాదేవీలు కొనసాగించండి**

బ్యాంకు అకౌంట్? తెరిచిన తర్వాత 3-4 నెలలకు ఒకసారి ఎంతో కొంత వరకైనా ఖాతాల్లో జమ చేసుకోవాలి. దీని కోసం బ్యాంకుల వద్దకు వెళ్లక్కర్లేదు. ఈ రోజుల్లో యూపీఐ పేమెంట్? విధానం అందుబాటులోకి వచ్చింది. తెలిసిన వారి వద్దకు వెళ్లి ఖాతా వివరాలు చెప్పి వారికి నగదు అందజేసి ఆ డబ్బులను ఖాతాలోకి పంపించాలని చెబితే చాలు. ఈ విధంగా సంవత్సరంలో రెండు నుంచి మూడు మార్లు చిన్నమొత్తాలను ఖాతాల్లో జమ చేసుకోవడం ద్వారా అకౌంట్స్? నిర్వహణలో ఉంటాయి. ఇలా చేయడం ఏదైనా ప్రభుత్వ పథకాలకు ఖాతా నంబర్లు ఇచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
Spot Speed NEWS
T MEDIA
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook